# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 69 గుంటూరు, బుధవారం 19- 11 - 2025 పేజిలు : 4 వెల. 2/-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ఏపీలో ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ పాలసీ



ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' అనే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిందని ఏపీ బయోడై వర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. ఈ విధానం ద్వారా పేద, ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల వరకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరు ల సమావేశంలో మాట్లాడారు. రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు బీమా సంస్థ ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందుతుందని, ఆపై అయ్యే ఖర్చును రూ.25 లక్షల వరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరిస్తుందని వివరించారు. ఈ పాలసీతో రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుం బాలకు మేలు జరుగుతుందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ కింద వేర్వేరు ప్యాకేజీలు, రేట్లతో ప్రజలను గందరగోళానికి గురిచేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. కానీ, కూటమి ప్రభుత్వం అన్నిం టినీ ఒకే ప్యాకేజీ కిందకు తీసుకొచ్చి, అందరికీ ఒకే ప్రమాణాలతో నాణ్యమైన వైద్యం అంది స్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోని 31 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఈ మార్పుల వల్ల ప్రస్తుత లబ్ధిదారులకు ఎలాంటి నష్టం జరగదని, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల భద్రతకు కూడా ఢోకా లేదని హామీ ఇచ్చారు. పాలసీ నిర్వహణ కోసం రాష్ట్రాన్ని శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు జోన్-1గా, గుంటూరు నుంచి రాయలసీమ వరకు జోన్-2గా విభజించినట్లు చెప్పారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీతో ఏపీని దేశంలోనే ఆరోగ్య రోల్ మోడల్‌గా నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని విజయ్ కుమార్ అన్నారు.

# అన్నదాత సుఖీభవ నిధులు విడుదల



**అమరావతి, నవంబర్ 18 క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్‌లో పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత కింద 46.86 లక్షల మంది రైతుల ఖాతాలకు మొత్తంగా రూ.3,135 కోట్ల రూపాయలు జమ చేయడానికి రంగం సిద్ధమైంది. ఈ పథకం ద్వారా ఒక్కో రైతుకు కేంద్రం రూ.2,000, రాష్ట్రం రూ.5,000 చొప్పున మొత్తం రూ.7,000 లభిస్తుంది. ముందుగా ప్రధాని నరేంద్ర మోడీ తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి పీఎం కిసాన్ నిధులను విడుదల చేయగా, అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి మండలం, చినదాసరిపల్లి గ్రామంలో మధ్యాహ్నం అన్నదాత సుఖీభవ నిధుల్ని విడుదల చేస్తారు. ఈ నిధుల కేటాయింపులో 70 శాతం పైగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని రైతులకు తప్పనిసరిగా తెలియజేయాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అధికారులను ఆదేశించారు. అలాగే, ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవాలను లైవ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని నియోజక కేంద్రాలలో, రైతు సేవా కేంద్రాలలో ప్రసారం చేయాలని సూచించారు. అధికారులు కేవలం నిధుల విడుదలకే పరిమితం కాకుండా, ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా (తోటాపురి మామిడి, బర్లీ పొగాకు, ఉల్లి సాగు వంటి) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మార్కెట్ సౌకర్యం పెంపు, భూసార పరీక్షలు, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు వంటి అంశాలపై రైతులకు అవగాహన పెంచడానికి గట్టి కృషి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే కార్యక్రమంలో డమ్మీ చెక్ లు తయారు చేయాలని, కార్యక్రమం జరిగిన తరువాత వారం రోజులపాటు ఔట్ రీచ్ కార్యక్రమం ద్వారా ప్రతి రైతును సంప్రదించి డబ్బు జమపై ఆరా తీయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సౌకర్యాలను తెలియచేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల సంఖ్య, అందుతున్న నగదు, అర్హతలు, పనిచేయని ఖాతాలు వంటి సమగ్ర వివరాలు అందుబాటులో ఉంచాలని కూడా అధికారులకు సూచించారు.


## మాడ్వి హిడ్మా కథ ముగిసింది:



మావోయిస్టు ఉద్యమంలో ఇరవై ఏళ్లకు పైగా సక్రియంగా పనిచేసి, బస్తర్ ప్రాంతాన్ని తన దృఢ కోటగా మార్చుకున్న మాడవి హిడ్మా, ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. భద్రతా దళాలకు "మోస్ట్ వాంటెడ్" నేతగా ఎన్నేళ్లుగా సవాలుగా నిలిచిన హిడ్మాను హతమైన ఘటనను భద్రతా వ్యవస్థ పెద్ద విజయంగా పరిగణిస్తోంది. మావోయిస్టు నాయకత్వంలో సాధారణంగా అనుసరించే విధానాలకు భిన్నంగా, హిడ్మా తనకంటూ ప్రత్యేకమైన దాడి శైలి, వ్యూహాలతో గుర్తింపు తెచ్చుకున్నాడు. అతని దాడులు తీవ్రంగా ఉండడమే కాకుండా, వాటి రూపకల్పన కూడా భద్రతా బలగాలకు ముందుగానే అంచనా వేయలేనంత క్లిష్టంగా ఉండేది.బస్తర్ ప్రాంత గిరిజన ప్రజలు మావోయిజం వైపు ఆకర్షితులు కావడానికి హిడ్మా ప్రభావం కూడా ఒక ముఖ్య కారణంగా చెబుతారు. ఆ సమయంలో మావోయిస్టు అగ్రనాయకత్వంలో ఏపీ, తెలంగాణ నాయకుల ఆధిపత్యం ఉండగా హిడ్మా ఎదుగుదలతో ఈ సమీకరణంలో మార్పు వచ్చింది. లో అత్యంత ప్రాధాన్యత కలిగిన "బెటాలియన్ నెం.1" కమాండర్‌గా ఎదిగిన అతడు, మావోయిస్టుల ముఖ్య వ్యూహకర్తగా నిలిచాడు. చివరకు ఛత్తీస్‌గఢ్-ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని మారేడుమిల్లి అరణ్యంలో జరిగిన ఎదురుకాల్పుల్లో హిడ్మా, అతని భార్య రాజక్కతో పాటు నలుగురు సమీప నాయకులు హతమయ్యారు.2010లో తాడిమెట్లలో

2 లో

## నేడు పుట్టపర్తిలో పర్యటించనున్న సీఎం మరియు డిప్యూటీ సీఎం



పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ వేడుకలకు దేశవిదేశాల నుంచి భక్తులతో పాటు రాజకీయ, వ్యాపార రంగాల ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో పుట్టపర్తి పట్టణం మొత్తం కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు.వీరితో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్ , అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, సత్యకుమార్ తదితరులు కూడా నేటి వేడుకలకు హాజరుకానున్నట్లు సమాచారం. ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు విస్తృతమైన భద్రతా చర్యలు చేపట్టారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన లోకేష్



రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా సోమవారం నాడు ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజలో లోకేశ్ తో పాటు సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి, నారా బ్రహ్మణి, దేవాన్ష్ పాలుపంచుకున్నారు.కుటుంబ సభ్యులందరూ కలిసి భక్తిశ్రద్ధలతో ఈ పూజలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఇది ఒక మధురమైన జ్ఞాపకమని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా తాము రుద్రాభిషేకం సహా పలు ప్రత్యేక పూజలు చేసినట్లు నారా బ్రహ్మణి సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఆ పరమశివుని కరుణాకటాక్షాలు తమ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కుటుంబ శ్రేయస్సుతో పాటు, రాష్ట్ర అభివృద్ధి, ప్రజలందరి జీవితాల్లో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వివరించారు.

## ఏయ్ నువ్వెందుకు వచ్చావ్..ఎవడు రమ్మన్నాడు..



సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మరోసారి కోపగించుకున్నారు. సాధారణంగా ఎప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా కనిపిస్తుంటారు బాలయ్య. అలాంటి బాలయ్యకు కోపం వస్తే ఎలాం ఉంటుందో అందరికీ తెలిసిన సంగతే. ఆగ్రహంతో ఊగిపోతుంటారు. అయితే బాలకృష్ణ ఎంత కోప్పడినా.. అది మా బాలయ్య ప్రేమ అంటూ మురిసిపోతుంటారు. బాలకృష్ణ కోపానికి సంబంధించి గతంలో ఎన్నో ఘటనలు చూశాం. తాజాగా మరోసారి ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. విశాఖపట్నం విమానాశ్రయంలో ఈ ఘటన జరిగింది. అయితే ఏం జరిగిందనే దానిపై క్లారిటీ లేదు కానీ.. ఓ వ్యక్తిని చూసి బాలయ్య చిందులేశారు. నువ్వెందుకు వచ్చావ్ ఇక్కడికీ అంటూ కోపంతో ఊగిపోయారు. నిన్ను ఇక్కడికి ఎవడు రమ్మన్నాడు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వెళ్లిపో.. సాయంత్రం కూడా వాడు కనిపించకూడదు అంటూ పక్కనున్న వారికి సూచించారు. అయితే ఎవరా వ్యక్తి.. ఏం జరిగిందనేదీ తెలియడం

2 లో

# ఏయ్ నువ్వెందుకు వచ్చావ్.. ఎవడు రమ్మన్నాడు.

లేదు కానీ.. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే తనను పలకరించడానికి వచ్చిన మహిళలతో అభిమానంగా మాట్లాడారు బాలకృష్ణ. సెల్ఫీలు కూడా దిగారు.

మరోవైపు బాలకృష్ణ నటిస్తున్న లేటెస్ట్ మూవీ అఖండ 2 తాండవం.. డిసెంబర్ నెలలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే అఖండ 2 టీమ్ విశాఖలో ఈవెంట్ నిర్వహిస్తోంది. ఈ ఈవెంట్ కోసం నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీనివాస్, నిర్మాత రామ్ ఆచంట విశాఖకు చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో ఈ ఘటన చోటుచేసుకుంది. మరోవైపు విశాఖ చేరుకున్న బాలకృష్ణ.. సింహాచలం అప్పన్నను దర్శించుకున్నారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను, ప్రొడ్యూసర్ రామ్ ఆచంటతో కలిసి సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారినిదర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంతకుముందు ఆలయానికి వచ్చిన అఖండ 2 చిత్ర బృందానికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కప్పస్తంభ ఆలింగనం, బేడా మండపం చుట్టూ చిత్ర బృందం ప్రదక్షిణలు చేసింది. ఆ తరువాత శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి మూల విరాట్టును దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సినిమా యూనిట్‌కు వేద ఆశీర్వచనం అందించారు. మరోవైపు అఖండ 2 సినిమాలోని తాండవం పాట ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. దీనికి మంచి స్పందన లభిస్తోంది.

# మాడ్వి హిడ్మా కథ ముగిసింది:

జరిగిన 74 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మరణానికి దారితీసిన దాడి హిడ్మా రూపకల్పన అని భావిస్తారు. ఇది మావోయిస్టు%–%భద్రతా దళాల ఘర్షణల్లో అత్యంత రక్తపాతం కలిగించిన ఘటనగా చరిత్రలో నిలిచిపోయింది. ఈ దాడి అనంతరం హిడ్మా పేరు మావోయిస్టు శ్రేణుల్లో వేగంగా పైకి ఎదిగింది. 2013లో చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ నేతల కాన్వాయ్‌పై జరిగిన దాడిలో మాజీ మంత్రి మహేంద్ర కర్మతో సహా 30 మంది మరణించగా, దీనికి కూడా హిడ్మా మేధోపరమైన రూపకర్తగా వ్యవహరించినట్లు విశ్వసిస్తారు. ఈ నేపథ్యం అతడిని దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ నుండి నేరుగా కేంద్ర కమిటీలోకి తీసుకెళ్లింది. బీజాపూర్, సుక్మా, దంతెవాడ, దక్షిణ బస్తర్ ప్రాంతాల్లో మావోయిస్టు కార్యకలాపాలకు అతడు నాయకత్వం వహించాడు. 2017లో జరిగిన బుర్కపాల్ దాడిలో 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు, అలాగే విన్నా%–%టేకులగూడ దాడుల్లో 21 మంది జవాన్లు మరణించారు.బీజాపూర్ జిల్లా పూవర్తి గ్రామంలో జన్మించిన హిడ్మా, కేవలం 16 ఏళ్ల వయస్సులోనే "బాల్ సంగం" ద్వారా మావోయిస్టు ఉద్యమంలో చేరాడు. గెరిల్లా యుద్ధ వ్యూహాల విషయంలో అతని నైపుణ్యం అసాధారణం. గోండి, హల్బీ, హిందీ, తెలుగు, కొంత మరాఠీ మాట్లాడగలగడం అతనికి బలం. పాఠశాల విద్య తక్కువగా ఉన్నప్పటికీ, ట్యాబ్లెట్, మొబైల్, ల్యాప్‌టాప్ వంటి పరికరాల వినియోగంలో ఆశ్చర్యకరమైన ప్రావీణ్యం కలిగి ఉండేవాడని సహచరులు చెబుతారు. భద్రతా బలగాలు హిడ్మాను పట్టుకోవడానికి ఆరు సార్లు ప్రయత్నించినప్పటికీ ప్రతి సారి విఫలమయ్యాయి. ఈ ఆపరేషన్లలో 100 మందికి పైగా జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. నాలుగు నుంచి ఐదు దశల భద్రతా వలయం అతడిని ఎల్లప్పుడూ కాపాడేది. పోలీసుల వద్ద ఉన్న అతడి 25 ఏళ్ల నాటి పాత ఫోటో ఆధారంగా మాత్రమే అతడిని గుర్తించేందుకు ప్రయత్నించాల్సి వచ్చేది. తన దళ సభ్యులతో స్నేహపూర్వకంగా, నవ్వుతూ ఉండే హిడ్మాదాడుల విషయంలో మాత్రం అత్యంత క్రూరత ప్రదర్శించేవాడని చెప్పబడుతుంది. కేంద్ర కమిటీలోకి ఎదిగిన ఏకైక తెలంగాణేతర గిరిజన నాయకుడిగా కూడా అతడు గుర్తింపుపొందాడు.ఇలాంటి ఎన్నో రక్తపాతం ఘటనలకు కారణమైన హిడ్మా హతంతో భద్రతా బలగాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. అతడి చేతిలో ప్రాణాలు కోల్పోయిన జవాన్ల కుటుంబాలకు ఈ ఘటన కొంత ఉపశమనం ఇచ్చింది. హిడ్మా మరణం దేశంలో మావోయిజం బలహీనపడటానికి కీలక దెబ్బగా వ్యవహరిస్తుందని భావిస్తున్నారు.

# విజన్ బిల్డింగ్ పై వివోఏలకు శిక్షణ!






**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మండలంలోని వెలుగు కార్యాలయం నందు మంగళవారం విజన్ బిల్డింగ్ పై వివో ఏ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మాణిక్యాలరావు పాల్గొని విజన్ బిల్డింగ్ పై వివో ఏలకు అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో వివోఏలు వాళ్ల సచివాలయ పరిధిలో గ్రామానికి కావలసిన సౌకర్యాలు వంటి వాటిపై రిపోర్టు తయారుచేసి అందజేయాలని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి పరంగా సమస్యను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఏపిఎం మాణిక్యాలరావు తెలియజేశారు. కావున వివో వీలందరూ తప్పనిసరిగా దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రవికుమార్, సిసిలు సాంబయ్య, బ్రహ్మయ్య, శేషయ్య, భాస్కర్, శ్రీనివాసరావు, అకౌంటెంట్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# నాగలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**బిక్కవోలు క్రైం కౌంటర్ నవంబర్ 19.**రాజమండ్రి వాస్తవ్యులు ద్వారంపూడి వెంకట రెడ్డి భార్య నాగలక్ష్మి పుట్టినరోజు సందర్భంగాసోమవారంబిక్కవోలు మండలం బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం చేసి ఆకలి తీర్చారు.తన పుట్టినరోజు ఆనందం లో పలువురు నిరుపేదలు ఆనందంగా పాలు పంచుకోవాలనే మంచి ఉద్దేశ్యం తో ఈ అన్నదానం ఏర్పాటు చేసినట్లు నాగలక్ష్మి తెలిపారు. పుట్టినరోజు రోజులాంటి మంచి రోజు ఇలా సేవాకార్యక్రమంల ద్వారా జరుపుకోవడం మంచి నిర్ణయం అని ఈ సందర్భంగా కె అర్ కె ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలుపుతూ ఆమె కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానం లో పాల్గొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని నాగలక్ష్మి ని ఆశీర్వదించారు.

ఎక్కడో రాజమండ్రి లో ఉంటూ ఇక్కడి నిరుపేద ల ఆకలి తీర్చిన నాగలక్ష్మి వారి కుటుంబ సభ్యులను ట్రస్ట్ కార్యవర్గం అభినందించి ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడం అంటే ఆ పరమాత్మ కి సేవ చేసినట్లే,



అందులో తన ఆనందం నిరుపేదల ఆకలి తీర్చడం ద్వారా తీర్చుకోవడం మరింత భగవంతుడి ఆశీస్సులు పొందడమే.

# మిరప సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం కాశిపాడు గ్రామంలో మిరప సాగులో చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాట్ సెంటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ ఎం నగేష్ హాజరై మిరప సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు మందులు ఎలా పిచికారి చేయాలో రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి ఎన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** ఫిరంగిపురం మార్కెట్ యార్డ్ పరిధి పేరేచర్ల గ్రామంలో శ్రీ విజయ వెంకటేశ్వర కాటన్ (రంగారావు) మిల్లులో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఫిరంగిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్,ఫిరంగిపురం, మేడికొండూరు మండల టీడీపీ నాయకులు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తెనాలి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** మేడికొండూరు మండలం పొట్లపాడు గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ను మంగళవారం ప్రారంభించారు గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు

# వ్యవ 'సాయం' చేసే.. అన్నదాతా.. సుఖీభవ మాగులూరి భానుప్రకాష్ :



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో పురోగతి సాధిస్తున్నా ఈనాటికీ 50 శాతం పైనే గ్రామాలలో కష్ట నష్టాలకోర్చి వ్యవసాయం చేసే రైతన్నల రాజ్యం మనది. రైతే రాజు అని నమ్మిన దేశం మనది. పేద రైతు, కూలీల కుటుంబాలలో ఈనాటికీ ఆర్థిక భారంతో, అప్పుల ఊబిలో కూరుకుపోయి, కనీసం వందల రూపాయలు లేక ఆ కుటుంబాల్లోని విద్యార్థుల, చిన్నారుల తలరాతలు మారిపోతున్నాయి. చదువులు అటకెక్కి యువ భారతం దారి తప్పుతుంది. తల్లి దండ్రుల నిరక్ష్యరాస్యత, సామాజిక మాధ్యమాల ప్రభావం కొంత కారణమైతే, ప్రభుత్వ పాఠశాలల్లో జవాబుదారీ తనం లోపించటం కూడా కారణం. దేశానికి అన్నం పెట్టె రైతు కుటుంబం బావుండాలి. విద్య, వైద్యం విషయాల్లో పేద రైతాంగానికి అవగాహన లేకపోయినా ప్రభుత్వాలు తగిన బాధ్యతతో, సహకారంతో వారికి అండగా నిలవాలి. అన్నదాతా సుఖీభవ కార్యక్రమంతో, కూటమి ప్రభుత్వాన్ని అభినందిస్తూ, బడ్జెట్ అంకెల్లో, మాట గారడీలకు పరిమితం కాకుండా, చిత్తశుద్ధితో పంటల గిట్టుబాటు ధరల్లో, భీమాతో రైతుకు న్యాయం చేయాలి. పేద రైతు కుటుంబాల విద్యార్థులకు అదనపు సాయం అందించాలి. రైతు ఆత్మహత్య అనే పదం దేశ ఆత్మగౌరవానికి మాయని మచ్చ. గ్రామీణ రైతాంగం కూడా ప్రభుత్వ సలహాలను పాటించి, ఆధునిక వ్యవసాయ పద్ధతులలో మార్పును ఆహ్వానిస్తూ పురోగమించాలి. జై జవాన్ , జై కిసాన్..


# ఈనెల 22న ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా!




| S.NO | Company Name | Job Role | Qualification | Work Location | Salary | Gender | Age Group | Vacancies |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Gaint Clout Technologies | Full Stack Developpers | B.Tech & MBA & MCA | Hyderabad | 4.8 Per Annum | Male/Female | 20-30 Years | 40 |
| | | Associate Softwer | B.Tech & MBA & MCA | | 3.6 Per Annum | Male&Female | | |
| 2 | Axis Bank(NIIT) | Assistant Manager | Any Graduation | Hydrabad & Andhra Pradesh | 4.4 Per Annum | Female | | 50 |
| 3 | Techlynx Innovations Pvt.Ltd | Frontend & Backed Developers / Web Developers,Java Full Stoke Developers / Paython Developers | Any Graduation, B.Tech, MCA (or) MBA (2022 To 2025 Passedouts Only) | Hyderabad | 1.8 To 3.0 Per Annum | MALE/FEMALE | 20-25 Years | 45 |
| 4 | RBL Bank(NIIT) | Relationship Manager | Any Graduation + 2 Yers Experience | Hydrabad & Andhra Pradesh | 9.0 Per Annum | Male/Female | 25-35 Years | 55 |
| 5 | Medplus Pharmacy | Pharmacists | D or B or M Pharmacy | Bapatla Dt & Guntur & Krishna Dt | 18,000/- to 20,000/- Per Month | Male/Female | 19-30 years | 55 |
| 6 | Aurobindo Pharma Ltd (SSSV Soluatins ) | Producaton ,QA ,QC | MSc -Any Chemistry ,B.Tch ,BSc,ITI | Hyderabad & Ap | Rs.17,000ctc/- | Male | 19-26 years | 70 |
| | | Assembling Deberginig Testing | B.tech,Degree ,Diploma,Inter | Tirupathi | Rs. 15,000/- Per Month | Male & Female | 19 to 26 Years | |
| 7 | Varun Motors Pvt Ltd. | Team Leaders ,Sales Executives | Any Graduation ,Diploma | Bapatla Dt & Guntur & Krishna Dt | Rs.12,000 to Rs.15,000 | Male | 18 to 28 years | 50 |
| 8 | Credit Acces Grameena | Kendra Managers | Inter and above Any Graduation | Guntur Dt | Rs.12,000 to Rs.15,000 | Male & Female | 18-35 Years | 65 |
| 9 | BSG -Enterprises | Assembling & Producatin opearaters | 10th To any Graduation | Chennai | Rs.16,700 Per Month | Male/Female | 18 to 32 years | 90 |
| 10 | L & T constractins | Welders,Plumbinig ,Electricians ,Carpenters | 10th and above ITI All Trades | All Over Ap & Ts | Rs.17,000 to Rs.19,000+ Incentives | Male/Female | 18 to 30 years | 85 |
| 11 | Hero | Operator Manufactrinig | ITI, ANY DEGREE, DIPLOMA, B.TECH | Tirupathi | Rs.18,000 CTC | Male/Female | 18 -24 years | 50 |
| 12 | Modren Security Force india Pvt Ltd( Krishna Pantam Port ) | Security Guards | 10th and above | NELLORE-Krishna Patnam Port | Rs. 22,000/- Per Month+ free Food + Room | Male | 18 to 30 Years | 80 |
| 13 | Innovsource( SBI Cards) | Relationshipe Executives (in side Bank) | Inter & Any Graduation | Parchur, Chirala, Bapatla Dt | Rs. 15,000/- to Rs. 5,00,000/- Per Annum + Good Incentives | Male, FeMale | 20 to 30 Years | 60 |
| 14 | Skill Kraft | Soft Skills Trainers | Any Graduation | Guntur,Addanki,Bapatla Dt | Rs.15,000/- To Rs.20,000 Per Month | MALE/FEMALE | 19 to 24Years | 50 |
| 15 | Andhra Co-Operative socitey Ltd | Sales Officer ,Team Leads | Inter, Any Graduation | Bapatla Dt, Guntur & Krishna Dt | Rs.15,000/- to Rs.18,000/- CTC/- | Male & Female | 18 to 30 Years | 30 |
| 16 | Navatha Road Transports Pvt Ltd | Plembers, Loodinig, Un Lodinig Supervisers | ITI-pleminig, 10 th any Graduation | Vijayawada | Rs.11,500/- to Rs. 20,000.- Per Month | Male | 18 to 35 Years | 30 |

**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మార్టూరులోని శ్రీ హర్షణి డిగ్రీ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో మెగా జాబ్ మేళా జరుగుతుందని పార్టీ కార్యాలయ ప్రతినిధి మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. జాబ్ మేళా నందు మొత్తం ప్రఖ్యాతిగాంచిన 16 కంపెనీలు పాల్గొంటాయని ఆయన చెప్పారు. నిరుద్యోగ యువతీ యువకులు 9988853335,8712655686 నెంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. రిజిస్ట్రేషన్ ద్వారా లాగిన్ అయిన అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూకి రావాలని సూచించారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు



రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం నాటికి 32,793 మంది రైతుల నుంచి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, వారి ఖాతాల్లో రూ.560.48 కోట్లను జమ చేశామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 30 శాతం అధికమని ఆయన వెల్లడించారు. విజయవాడ రూరల్ కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతిని వివరించారు.రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, నిజాయతీగా కొనుగోళు జరుపుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, ఈసారి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం వల్లే కొనుగోళ్లు పెరిగాయని అన్నారు. ధాన్యం అమ్మిన వారిలో చిన్న, సన్నకారు రైతులతో పాటు 6,600 మంది కౌలు రైతులు కూడా ఉన్నారని వివరించారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకుని, దేశంలోనే తొలిసారిగా 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని గర్వంగా చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఖాతాలో 6 గంటల్లోనే రూ.2.08 లక్షలు, ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన నీలం త్రిమూర్తులు ఖాతాలో 5 గంటల్లోనే డబ్బులు జమ చేశామని ఉదాహరణగా పేర్కొన్నారు.సాంకేతికతను వినియోగిస్తూ రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా వాట్సాప్ ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ఏ రోజు, ఏ మిల్లుకు అమ్మాలో వారే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. 73373 59375 నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపితే, షెడ్యూల్ వివరాలు వాట్సాప్‌లోనే వస్తాయని, ఇప్పటివరకు 500 మంది రైతులు ఈ సేవలను వినియోగించుకున్నారని వివరించారు.రానున్న అల్పపీడన తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు. రైతు భరోసా కేంద్రాల్లో 50 వేల టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని, ఇప్పటికే 19 వేల టార్పాలిన్లను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. గోనె సంచుల కొరత లేకుండా 6.34 కోట్ల గోతాలను సిద్ధం చేశామన్నారు. ఈ సీజన్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ ఎస్. ఢిల్లీ రావు కూడా పాల్గొన్నారు.

# బైక్ షోరూం సర్వీస్ సెంటర్ ని ప్రారంభించిన న్యాయవాది విజయ్ కుమార్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** గుంటూరు అమరావతి రోడ్డులో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన "ఎసర్" ఈ బైక్ షోరూమ్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభిస్తున్న ..లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నార

# ప్రతిష్టాత్మకంగా గ్రంథాలయ వారోత్సవాలు: విజయ భాస్కర్ రెడ్డి



**సంతమాగులూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** గ్రంథాలయ శాఖ నందు మంగళవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఐదవ రోజు విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, క్యారమ్స్, కోకో వంటి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం 41 మంది విద్యార్థులకు పోటీ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. వారోత్సవాలు ముగింపు రోజున గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖులచే బహుమతుల ప్రధనోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. వారోత్సవ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు

# నలుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్ ఎస్సై అమీర్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పల్నాడు జిల్లా అమరావతి మండలం లోని మండేపూడి గ్రామ శివారులో పొలాలలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అమరావతి ఎస్ఐ అమీర్ మంగళవారం అదుపులోకి తీసుకున్నారు . గౌరవ పల్నాడు జిల్లా ఎస్పీఆదేశాల మేరకు,గౌరవ సత్తెనపల్లి డి.ఎస్.పి సూచనల మేరకు రైడ్ నిర్వహించారు . వారినుండి 15,750/- రూపాయల నగదను సీజ్ చేసి కేసు నమోదు చేశారు . ఈ సందర్భంగా ఎస్సై అమీర్ మాట్లాడుతూ అమరావతి మండల పరిధిలో ఎవరైనా అసాంఘీకి కారక్రమాలకు, బెట్టింగ్లకు, పేకాటలు నిర్వహించినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు పోలీస్ సిబ్బంది గణేష్ తదితరులు ఉన్నారు.

# హాస్పటల్ ప్రారంభోత్సవానికి మంత్రికి ఆహ్వానం!



**ఉమ్మడి ప్రకాశం జిల్లా: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రముఖ వైద్య నిపుణులు నూతన స్వస్థ హాస్పటల్ అధినేత కట్ట సాయి తేజ మంగళవారం ముప్పవరంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కలిశారు. ఈ నెలలో గుంటూరులో స్వస్థ హాస్పటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆయన మంత్రిని ఆహ్వానించారు. స్వస్థ హాస్పటల్ ద్వారా ప్రజలకు అందించే వైద్య సేవలను గురించి డాక్టర్ సాయి తేజ మంత్రికి తెలియచేశారు. హాస్పటల్ నందు ఏర్పాటుచేసిన ఆధునికరణ టెక్నాలజీ మిషన్లు గురించి సాయి తేజ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తప్పనిసరిగా వస్తానని చెప్పారు. వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట మంత్రి రవికుమార్ తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన శాసన సభ్యులు కన్నా గారు



**సత్తెనపల్లి నియోజకవర్గం** బాధితులకు అండగా సీఎం సహాయనిది
కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుంది
సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు.సత్తెనపల్లి నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయ నిధికి చెందిన 23మంది లబ్ధిదారులకు



మంజూరైన14,64,050రూపాయలు విలువైన చెక్కులను సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు లబ్ధిదారులకు అందించడం జరిగింది
ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు

# వైయస్ షర్మిల ను కలిసిన కైపు వెంకట కృష్ణారెడ్డి

**దర్శి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** విజయవాడలోని పార్టీ కార్యాలయం నందు పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ని మంగళవారం దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణారెడ్డి కలిశారు. నియోజకవర్గానికి సంబంధించి పలుకు కీలక అంశాలను వెంకట కృష్ణారెడ్డి షర్మిల దృష్టికి తీసుకువెళ్లారు. రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాలు, కొనసాగుతున్న కార్యచరణ ను ఆయన షర్మిలాకు తెలియజేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని షర్మిల వెంకటకృష్ణారెడ్డికి సూచించారు.



# 1.20 కోట్లు తో గర్ల్స్ స్కూల్ అదనపు గదుల ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ దంపతులు





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ పట్టణంలోని %చీరాా% కాలనీ నందు ఫస్ట్ వార్డ్ గర్ల్స్ స్కూల్లో 1.20 కోట్లు వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవ ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వారి సతీమణి గోనుగుంట్ల లీలావతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించడంలో భాగంగా ఈ అదనపు గదులను నిర్మించడం జరిగిందని, ఇది నాణ్యమైన విద్యకు దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు







**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్టర్ సంక్షేమ సంరక్షణ కొరకు. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఠి.జి.నె%శీ%. 366/2025. విజయవాడ గాంధీ నగర్ లోని కందుకూరి కన్వెన్షన్ హాల్ నందు.న మంగళవారం ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. నూతన ప్రారంభోత్సవ%శీ%. కార్యక్రమం. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ :డా! జయప్రకాష్ గంజికుంట అధ్యక్షతలో ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమానికి 26 జిల్లాల నుండి పాస్టర్లు.పాస్టరమ్మలు. వెయ్యి మందికి పైగా సమావేశమైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజమండ్రి నుండి దహించు అగ్ని మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు. డా! థామస్ పాల్గొని దైవ సందేశం అందించి. ప్రార్థనతో ఆంధ్ర ప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ను కమిటీతో కలిసిప్రారంభించినారు. ఈ కార్యక్రమమునకు విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ అడ్వైజర్. రెవ. ఫాదర్. అ ఇన్నయ్య బెల్లంకొండ మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాస్టర్స్ అందరూ డినామినేషన్ బేధం లేకుండా ఐక్యత కలిగి ఒకటిగా హెచ్చుతగ్గులు లేకుండా అందరూ కలిసి బైబిల్ లోని అపోస్తులు వలె ఐక్యతతో ప్రభువు రాజ్య స్థాపన కొరకు ప్రయాస పడాలని ప్రభువు మెచ్చుకొనునట్లు దైవ సేవలు కొనసాగించాలని ఆంధ్ర రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాస్టర్స్ అందరూ డినామినేషన్ బేధం లేకుండా ఐక్యత కలిగి హెచ్చుతగ్గులు లేకుండా అందరూ కలిసి ప్రభువు రాజ్య స్థాపన కొరకు ప్రయాస పడాలని ప్రభువు మెచ్చుకొనునట్లు దైవ సేవలు కొనసాగించాలని అర్హత కలిగిన పాస్టర్లకు ప్రభుత్వం నుండి జిల్లా కలెక్టర్ తో ఇచ్చే మ్యారేజి లైసెన్సు విషయంలో ఈ ఫెలోషిప్ కీలక పాత్ర పోషించి పాస్టర్లకు అవగాహన కల్పించి దళారి వ్యవస్థ లేకుండా ఉచితంగా మ్యారేజి లైసెన్సులు ఇప్పిస్తామన్నారు అందరూ కలిసి.ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు. కొరకు ప్రభుత్వ పాలన కొరకు ప్రార్థించాలని కోరి ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ జనరల్ సెక్రటరీ. రెవ. జి. ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే పాస్టర్స్ అందరికీ ఫెలోషిప్ నుండి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపినారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్. డా! వడ్లమూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చర్చిలపై పాస్టర్లపై క్రైస్తవులపై ఎవరైనా దాడులు జరిగినప్పుడు వెనివెంటనే ఈ ఫెలోషిప్ కమిటీ ద్వారా ప్రభుత్వ దృష్టికి స్వీయ పరిష్కారం కొరకు పనిచేస్తుందన్నారు. మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థనుండి చర్చిల నిర్మాణానికి జై సలాం హెూలీ మరియుల్యాండ్ యాత్రకు సంవత్సరమునకు 500 కోట్లు క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్స్ కేటాయింపు కొరకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ బిషప్ :జయ ప్రకాష్ గంజికుంట మాట్లాడుతూ ఈ ఫెలోషిప్ రాష్ట్రంలోని జిల్లాలోని మండలాల్లోని లోకల్ ఫెలోషిపులతో కలిసి పని చేస్తుంది అన్నారు అందరిని కలుపుకొని ఐక్యపరిచి పాస్టర్ల పరిచర్యలో ముఖ్యంగా ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పెద్దల ద్వారాప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని చెప్పారు అలాగే రాష్ట్రంలోని సమస్యగా మారిన స్మశాన వాటికల విషయమై రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో స్థలాలు కేటాయింపు కొరకు ప్రభుత్వం ద్వారా ఆదేశాలను జిల్లా కలెక్టర్లకు వచ్చినట్లు ప్రభుత్వ పెద్దల ద్వారా ప్రభుత్వం నుండి సాధిస్తాం అన్నారు. త్వరలో అన్ని జిల్లాల్లో తెలియజేశారు నియోజకవర్గాల్లో మండలాల్లో ఈ ఫెలోషిప్ పనిచేయుటకు నాయకులుగా లీడర్లుగా బోర్డు కమిటీలోకి కొందరిని తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ స్టేట్ కమిటీ వారు. వైస్ ప్రెసిడెంట్ బిషప్ పి. సుందరరావు. బిషప్. పి. నతానిల్. సెక్రటరీ.రెవ. ఏ యెహెూషువ. ట్రెజరరీ.రెవ. కె. మోజేష్. ముఖ్య సలహాదారులు. రెవ. డా! ఏ. మాణిక్యరావు.రెవ. టీ.దేవ సహాయం. బ్రదర్ గాంధీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం,రంప ఎర్రంపాలెంలో వైసిపి కోటి సంతకాల సేకరణ.



**గోకవరం నవంబర్ 19 క్రైమ్ కౌంటర్ ప్రతినిది** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, మరియు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రాంజీ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన గోకవరం,రంపాయరంపాలెం గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసిస్తూ కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తోట రాంజీ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గ్రామలలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాలకి ప్రజానీకానికి వైద్యాన్ని, వైద్య విద్యను దూరం చేసే ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటుకరణను రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలన్నారు. సంక్షేమ రంగాల బాధ్యత ప్రభుత్వలదే అన్నారు. పేదలకు వైద్యాన్ని వైద్య విద్యను దూరం చేసే విధానాలను మానుకోవాలని హెచ్చరించారు.ప్రజా ఆరోగ్య వ్యవస్థను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దానరి చినబాబు, సుంకర వీరబాబు,పాటి రాంబాబు,నారాలశెట్టి శివ,తోట్ట సత్యనారాయణ, దాకారపు ధర్మరాజు, అంబటి అబ్రహం, బూలా అబ్బులు,నున్నం రాంబాబు,కర్రీ సూరరెడ్డి,అక్షింతల రాజా,మడికి మైనరబాబు,బిజ్జి రాజు, పాటి అప్పలరాజు, పాటి వెంకటరావు,జలెం రాము,బాడితబోయిన చిన్న,బొర్రా శేఖర్,నందూరి బుజ్జి, వీర్ల వెంకటేశ్వరరావు,అచ్చిబాబు,శివాజీ,అర్జునరావు,నాగేశ్వరరావు, షేక్ వల్లి,శ్రీను,కర్రీ రత్నరాజు,శుభకర్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# శివాలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల





**గోకవరం నవంబర్ 18 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:** గోకవరం గ్రామ శివారులో ఉన్న శ్రీ పార్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి అలయం వద్ద మంగళవారం నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని, ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు కంబాల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయం వద్ద కోనేరు నిర్మాణానికి ఇటీవలే 5 లక్షలు రూపాయలు కమిటీ సభ్యులకు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, అంజలి, పదిలం మురళి దేశాల నరేష్, తాటికొండ సురేష్, అంబటి శ్రీను, కొలుసు రాంబాబు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ పనుల్లో వావ్!

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 18 : వర్షపు నీటిని ఒడిసిపట్టడంలో జిల్లా యంత్రాంగం చేసిన కృషి ఫలించింది. అడుగంటిన భూగర్భ జల మట్టాన్ని పెంచడంలో సఫలీకృతమైంది. ఏకంగా కేంద్రప్రభుత్వమే మెచ్చి ప్రశంసాపత్రం ఇచ్చి శభాష్ అంటూ అభినందించింది. జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా జాతీయ స్థాయిలో రెండో స్థానంలో నిలవడంతో మంగళవారం ఢిల్లీలో జలశక్తి శాఖ మంత్రి సీఆర్.పాటిల్ చేతులమీదుగా కలెక్టర్ రాజాబాబు ఈ అవార్డును అందుకున్నారు. ఆరో జాతీయ ఉత్తమ జల పంచాయతీ అవార్డుకు పీసీపల్లి మండలం మురుగుమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైన విషయం విదితమే. 2022–23 సంవత్సరంలో జిల్లాలో డ్వామా ఆధ్వర్యంలో వాటర్‌షెడ్ పథకంలో భాగంగా నీటి సంరక్షణ పనులు చేపట్టారు. వాటర్‌షెడ్ నిధులు, ఇతర శాఖల భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. అందులో భాగంగా రెడ్జ్–టు–వ్యాలీ విధానంలో వివిధ రకాలైన సహజ వనరుల యాజమాన్యపు పనులు చేసి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలమట్టాలను పెంపొందించడంలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఖండిత కందకాల పనులు, చిన్న ఊట కుంటలు, పెద్ద ఊటకుంటలు, దగవుట్ పాండ్స్, అమృత్ సరోవర్లు, పూడికతీత పనులు చేయడం ద్వారా దాదాపు 8.21 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిల్వ చేశారు. ఇందుకు గాను 51 పనులకు సుమారు రూ.97 లక్షల నిధులు ఖర్చుచేశారు. ఈ పనులలో సాధించిన పురోగతిని వివరించేలా డాక్యుమెంట్ చేయించి గతేడాది అక్టోబరులో కేంద్రానికి నామినేషన్ పంపించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్‌లో కేంద్ర బృందం వచ్చి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించింది. దీంతో జిల్లాకు జాతీయస్థాయిలో రెండో ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది. మంగళవారం ఢిల్లీలో కలెక్టర్ రాజాబాబుకు ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.1.50 లక్షల నగదును అందించింది. ఈ పథకం అమలులో జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా పనులను పర్యవేక్షించిన డ్వామా పీడీ జోసఫ్‌కుమార్‌ను కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు అభినందించారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.